క్లుప్తంగా

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి



మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్

సదాశివపేట(సంగారెడ్డి): మున్సిపాలిటీలలో ఏళ్ల తరబడిగా సేవలు అందిస్తున్న కాంట్రాక్టు కార్మికులను పర్మనెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారం సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరిగిన దరలకు అనుగుణంగా కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, కార్మికులకు రావాల్సిన నూనెలు, సబ్బులు, భూట్లు తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు చౌదరిమసీష, రవి, కృష్ణ, శ్రీను, నాగేష్, బాలరాజ్, అమృతరావు, పాపయ్య, కిషోర్, రుక్కమ్మ, లక్ష్మీ, ప్రమీల పాల్గొన్నారు.

భాస్కర్‌రెడ్డికి చోటు



భాస్కర్‌రెడ్డి

న్యాల్‌కల్(జహీరాబాద్): కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ అసెంబ్లీ కమిటీని ఆ పార్టీ ఆది నాయకత్వం శనివారం ప్రకటించింది. ఈ కమిటీలో న్యాల్‌కల్ మండలంలోని మిర్జాపూర్ (ఎస్) గ్రామానికి చెందిన మాజీ డీసీసీ ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డికి చోటు కల్పిస్తూ టీపీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ ప్రకటించారు. ఈ సందర్భంగా భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో కమిటీలో అవకాశం కల్పించిన పార్టీ ఆది నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

ఆశావర్కర్లకు వేతనాలు పెంచాలి



వినతిపత్రం అందజేస్తున్న ఆశావర్కర్లు

మునిపల్లి(అందోల్): ఆశావర్కర్లకు రూ.18 వేల కనీస వేతనం ఇవ్వాలని సీఐటీయూ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం జూనియర్ అసిస్టెంట్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయు నాయకులు, ఆశా వర్కర్లు సంగీత తదితరులు పాల్గొన్నారు.

కాశీనాథ్‌శర్మకు నివాళి

పుల్‌కల్(అందోల్): పుల్‌కల్ గ్రామ పురోహితుడు కాశీనాథ్‌శర్మ(48) శనివారం గుండెపోటుతో మృతి చెందాడు. అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్, జడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి, పుల్‌కల్ ఎంపీపీ చైతన్యవిజయ్ భాస్కర్‌రెడ్డి, రైతుబంధు అధ్యక్షుడు నర్సింహారెడ్డి, ఆత్మకమిటీ అధ్యక్షుడు యాదగిరిరెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాస్‌చారి, ప్యాక్స్ డైరెక్టర్ మహేశ్‌బాబు గ్రామానికి చేరుకుని కాశీనాథ్‌శర్మకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాశీనాథ్‌శర్మ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు.

టికెట్ కేటాయించాలని దరఖాస్తు



దరఖాస్తు అందజేస్తున్న భీమయ్య

జహీరాబాద్ టౌన్: జహీరాబాద్ నియోజకర్గం నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ కేటాయించాలని ఆ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ భీమయ్య శనివారం గాంధీభవన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా భీమయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రీతం, జహీరాబాద్ ప్రాంత నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

జహీరాబాద్ టౌన్: పట్టణంలోని రాచన్నపేటలోని 14వార్డులో చేపడుతున్న సీసీ రోడ్డు పనులకు బీఆర్‌ఎస్ నాయకులు, మాజీ కౌన్సిలర్ నామరవికిరణ్ గుప్తా శనివారం శంకుస్థాపన చేశారు. బీఆర్‌ఎస్ నాయకులు నరేష్ రెడ్డి, అరుణ్, చంద్రశేఖర్, సురేష్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.



అందోల్ గురుకుల పాఠశాలలో మొక్క నాటుతున్న ఎమ్మెల్యే క్రాంతికిరణ్



జిన్నారం: బొల్లారంలో మొక్కల పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

హరితహారం ముమ్మరం

- మొక్కలు నాటిన ప్రజాప్రతినిధులు, అధికారులు
- పర్యావరణాన్ని పరిరక్షించాలని పిలుపు

వట్‌పల్లి(అందోల్): హరిత తెలంగాణే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ అన్నారు. కోటి మొక్కల పెంపకం కార్యక్రమంలో భాగంగా శనివారం అందోల్ గురుకుల పాఠశాలలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, కమిషనర్ తిరుపతి, కౌన్సిలర్లు భవాని, దుర్గేష్, ప్రిన్సిపాల్ రత్నరాజు, వైస్ ప్రిన్సిపాల్ అజ్మత్‌బేగం తదితరులు పాల్గొన్నారు.

గుమ్మడిదల మండలంలో...

జిన్నారం(పటాన్‌చెరు): కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా జిన్నారం, గుమ్మడిదల మండలాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు మొక్కలు నాటారు. శివానగర్, సోలక్‌పల్లి గ్రామాల్లో జెడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్, ఎంపీటీసీ స్వాతి తదితరులు మొక్కలు నాటారు. జిన్నారం, నల్తూర్, వావిలాల తదితర గ్రామాల్లో ఎంపీడీఓ రాములు, ఎంపీపీ రవీందర్‌గౌడ్, స్థానిక ప్రజాప్రతినిధులు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. గడ్డపోతారంలో సర్పంచ్ ప్రకాశ్‌చారి మొక్కలు నాటారు. బొల్లారం మున్సిపల్ పరిధిలో మున్సిపల్ చైర్‌పర్సన్ రోజారాణి, వైస్‌చైర్మన్ అనిల్‌కుమార్‌రెడ్డి, కౌన్సిలర్ చంద్రారెడ్డి ఆయా కాలనీలలో మొక్కలు నాటారు. గుమ్మడిదల గ్రామంలో ఎంపీపీ ప్రవీణ, జెడ్పీటీసీ కుమార్‌గౌడ్, ఎంపీడీఓ చంద్రశేఖర్ మొక్కలు నాటారు.

ప్రతి మొక్కనూ సంరక్షించాలి

మునిపల్లి(అందోల్): నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని జడ్పీటీసీ మీనాక్షిసాయికుమార్ అన్నారు. మండలంలోని బుదేరా మహిళా డిగ్రీ రెసిడెన్షియల్ కళాశాలలో బుదేరా సర్పంచ్ గౌరమ్మ, కళాశాల ప్రిన్సిపాల్ ఆరిఫా తెహసీన్, వైస్ ప్రిన్సిపాల్ పార్వతి, ఎపీఓ యాదగిరి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చంద్రయ్య, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు విజయ్ కుమార్, ఉపాధ్యక్షుడు భాస్కర్, ఎంపీఓ అంజలి దేవి, పంచాయతీ కార్యదర్శి నాగలక్ష్మి పాల్గొన్నారు.

గ్రామగ్రామాన హరితహారం

ఝరాసంగం(జహీరాబాద్): హరితహారం కార్యక్రమంలో భాగంగా ఝరాసంగం మండలంలోని ఆయా గ్రామాల్లో కోటి మొక్కల నాటే కార్యక్రమంలో భాగంగా అధికారులు, ప్రజాప్రతినిధులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుజాత, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు జగదీశ్వర్, అధికారులు రాజ్‌కుమార్, బాలకృష్ణ, లక్ష్మయ్య ప్రజాప్రతినిధులు, పరమేశ్వర పాటిల్ పాల్గొన్నారు.



జహీరాబాద్ టౌన్: మొక్క నాటుతున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

హరితహారంతో వాతావరణ సమతుల్యత

రాయికోడ్(అందోల్): మొక్కలతో వాతావరణ సమతుల్యత ఏర్పడుతోందని జెడ్పీటీసీ మల్లికార్జున్ పాటిల్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బసవరాజ్ పాటిల్ అన్నారు. మండలంలోని సింగితం గ్రామంలో శనివారం కోటి మొక్కల కార్యక్రమంలో భాగంగా ఎంపీపీ మమత, అధికారులతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశం, ఏపీఓ రమేష్, ఎంపీటీసీ నిరంజన్, అధికారులు విష్ణువర్ధన్, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

మొక్కలు నాటిన ఎమ్మెల్యే మాణిక్‌రావు

జహీరాబాద్ టౌన్: హరితహారంలో భాగంగా ఎమ్మెల్యే మాణిక్‌రావు పట్టణంలోని రంజోల్ నక్షత్ర పార్కులో మొక్కలు నాటారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లారెడ్డి, సీఐ రాజు, బీఆర్‌ఎస్ నాయకులు మొహియొద్దీన్, మురళీకృష్ణగౌడ్, వైద్యనాథ్, ముత్యాల చందు, ఇజ్రాయిల్ బాబీ, పాండు, జావీద్, అరుణ్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు అందరి బాధ్యత

సదాశివపేట(సంగారెడ్డి): పర్యావరణ పరిరక్షణకు అందరి బాధ్యత అని మున్సిపల్ వైస్‌చైర్మన్ చింతా గోపాల్ అన్నారు. కోటి మొక్కల పెంపకంలో కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని డబుల్ బెడ్రూం ఇళ్ల వద్ద మొక్కలు నాటారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు ఇంద్రమోహన్‌గౌడ్, విద్యాసాగర్‌రెడ్డి, గుండు రవి, చౌదరిప్రకాష్, కోఆప్షన్ మెంబర్ అంజయ్య, ఇంజనీర్ రాజేష, నాయకులు పాల్గొన్నారు.

గ్రామ గ్రామాన హరితహారం



సంగారెడ్డి టౌన్: మొక్క నాటుతున్న ప్రజాప్రతినిధులు



నారాయణఖేడ్: మొక్కలు నాటుతున్న నాయకులు, అధికారులు

సంగారెడ్డి టౌన్: కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా శనివారం సంగారెడ్డి, కందితో పాటు వివిధ గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో పసల్వాది సర్పంచ్ పట్నం నిర్మలమాణిక్యం, మండల అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

న్యాల్‌కల్ మండలంలో...

న్యాల్‌కల్(జహీరాబాద్): మండల పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్ అధ్వర్యంలో లెక్చరర్లు, విద్యార్థులు మొక్కలు నాటారు. అదేవిధంగా అత్నూర్‌లో వైస్ ఎంపీపీ గౌసోద్దీన్ అధ్వర్యంలో నాయకులు, ప్రజా ప్రతినిధులు మొక్కలు నాటారు.

నారాయణఖేడ్‌లో...

నారాయణఖేడ్: కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా నారాయణఖేడ్ తహశీల్ గ్రౌండ్‌లో మున్సిపల్ చైర్మన్ రుబీనానజీబ్, కౌన్సిలర్లు దారం శంకర్, మాజీద్, వివేకానంద్ తదితరులు మొక్కలు నాటి నీరు పోశారు. మున్సిపల్ మేనేజర్ వెంకటశివ్వయ్య, డిప్యూటీ తహశీల్దార్ అరవింద్, నాయకులు సద్దాం, హన్మండ్లు, మూఢ రామకృష్ణ, ఉబేద్ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని తుర్కపల్లిలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పరమేశ్వర్, సర్పంచ్ ప్రవంతి మొక్కలు నాటారు.

ఓటరు నమోదుపై అవగాహన

కంగ్టి(నారాయణఖేడ్): మండలంలోని తుర్కవడ్‌గాం గ్రామంలో కంగ్టి తహశీల్దార్ విష్ణుసాగర్ ఆధ్వర్యంలో శనివారం ఓటరు నమోదుపై అవగాహన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ మండలంలోని 43 మంది బీఎల్‌ఓలు క్యాంప్‌లు ఏర్పాటు చేసి శనివారం ఒక్క రోజే 432 ఓటరు నమోదు దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. ఇప్పటివరకు 554 దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు. ఆదివారంతో పాటు వచ్చే నెల 2, 3 తేదిల్లో అయా గ్రామాల్లో నూతన ఓటరు నమోదు శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌ఐ లక్ష్మణ్, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

పటాన్‌చెరు టౌన్: డివిజన్ పరిధిలోని కాలనీలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్ అన్నారు. శనివారం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో పర్యటించారు. గౌతంనగర్ కాలనీలో ఉన్న బోరు సమస్యను కాలనీవాసులు కార్పొరేటర్ వివరించగా సమస్య పరిష్కరిస్తానని హామీ నిచ్చారు. శ్రీరామ్‌నగర్ కాలనీలో విద్యుత్ వైర్లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలు నరికి అక్కడే రోడ్లపై వేయడంతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారని, చెట్ల కొమ్మలను తొలగించాలని రాంకీ ఇన్‌చార్జి సుమన్‌కు సూచించారు.

ఘనంగా మదర్ థెరిసా జయంతి



వట్‌పల్లి: రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న విద్యార్థులు



పటాన్‌చెరు టౌన్: మదర్ థెరిసా జయంతిని నిర్వహిస్తున్న దివ్యాంగులు

వట్‌పల్లి(అందోల్): సామాజిక కార్యకర్త మదర్ థెరిసా జయంతిని పురస్కరించుకొని శనివారం జోగిపేట ఆక్స్‌ఫర్డ్ పాఠశాల విద్యార్థులు ర్యాలీగా వెళ్లి స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. డాక్టర్ సిద్ధార్థ్, పీఈటీ నరసింహులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

దివ్యాంగులకు నిత్యావసర సరుకుల పంపిణీ

పటాన్‌చెరు టౌన్: మండల పరిధిలోని ఇస్నాపూర్ గ్రామ ఇందిరమ్మ కాలనీలో కండర క్షీణత వ్యాధి బాధితుల సంఘం ఆధ్వర్యంలో శనివారం మదర్ థెరిసా జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 15 మంది తీవ్రవైకల్య దివ్యాంగులకు ఇస్నాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు శివకుమారి, సతీష్ బాబు నిత్యావసర సరుకులను అందజేశారు. కార్యక్రమంలో తెలంగాణ మస్కులర్ డిస్ట్రోఫీ అసోసియేషన్ (టీఎండీఏ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవికుమార్, సామాజిక కార్యకర్త బాపు వెంకన్న, వాలంటరీ శ్రీనివాస్, దివ్యాంగులు, దివ్యాంగుల తల్లిదండ్రులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

జహీరాబాద్‌లో...

జహీరాబాద్: మానవతావాది మదర్ థెరిసా జయంతిని ఎమ్మెస్పీ నాయకులు జహీరాబాద్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు అబ్రహాం, ఉల్లాస్, కిట్టు, సురేష్, సుందర్, రాజు, రజనీ, జనార్ధన్ పాల్గొన్నారు.

నీలం మధు ముదిరాజ్‌కు సంపూర్ణ మద్దతు

- ఎన్నికల్లో పోటీకి రూ.లక్ష చెక్కు అందజేత

పటాన్‌చెరు టౌన్: పటాన్‌చెరు నియోజకవర్గం నుంచి నీలం మధు ముదిరాజ్‌కు బీఆర్‌ఎస్ అధిష్టానం టికెట్ నిరాకరించడంతో సబ్బండ వర్గాల ప్రజలు నీలం మధుకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో సబ్బండ వర్గాల ప్రతినిధిగా పటాన్‌చెరు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయాల్సిందేనని పట్టుబడుతున్నారు. కాగా ఎన్నికల్లో ఆర్థిక వనరుల విషయంలో సైతం తామంతా అండగా నిలుస్తామని భరోసా ఇస్తూ మాజీ పీఏసీఎస్ చైర్మన్ నారాయణరెడ్డి రూ.కోటి రూపాయలు ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే తాము సైతం నీలం మధుకు అండగా నిలుస్తామని గడ్డపోతారానికి చెందిన సురారం విజయలక్ష్మి–నగేష్ దంపతులు శనివారం రూ.లక్ష చెక్కును అందజేశారు. అనంతరం నీలం మధు మాట్లాడుతూ తనను నమ్ముతున్న అభిమానులు, సబ్బండ వర్గాల ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా త్వరలో అందరితో చర్చించిన కార్యాచరణ ప్రకటిస్తానని తెలిపారు.



నీలం మధుకు చెక్కు అందజేస్తున్న మహిళలు

పల్లెల్లో నిరంతర వైద్యసేవలు

ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు: గ్రామీణ ప్రాంతాల్లో నిరంతర వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం పీహెచ్‌సీ సబ్ సెంటర్లను ఏర్పాటు చేస్తోందని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. పటాన్‌చెరు మండలంలోని రుద్రారం, భానూరు, లక్డారం గ్రామాల్లో రూ.60లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం భవనాల నిర్మాణ పనులకు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లె దవాఖానాలు, బస్తీ దవాఖానాలు, పీహెచ్‌సీలతో పాటు ప్రతి జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేసి వైద్యసేవలు అందుబాటులోకి తీసుకొచ్చిన మహోన్నత వ్యక్తి సీఎం కేసీఆర్ అని కొనియాడారు. అనంతరం వివిధ గ్రామాల్లో హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. లక్డారంలో 12 మంది లబ్ధిదారులకు గొర్రెలను పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో ఎంపీపీ సుష్మాశ్రీ వేణుగోపాల్‌రెడ్డి, ఎంపీడీవో బన్సీలాల్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పాండు, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మొగుడంపల్లి మండల కేంద్రంలో..

జహీరాబాద్ టౌన్: మండల కేంద్రమైన మొగుడంపల్లిలో రూ.20 లక్షలతో నిర్మించనున్న హెల్త్ సబ్ సెంటర్ భవన నిర్మాణానికి శనివారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మహేష్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సీతారామరాజు, బీఆర్‌ఎస్ నాయకులు విజయమోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

అమీన్‌పూర్ మున్సిపాలిటీలో...

పటాన్‌చెరు నియోజకవర్గంలోని అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడ, మంజీర నగర్ కాలనీ, సాయిరాం కాలనీలలో నిర్మించనున్న పీహెచ్‌సీ సబ్ సెంటర్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం చక్రపురి కాలనీలో ఏర్పాటు చేసిన హరితహారంలో పాల్గొని మొక్కలు నాటారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి, వైస్‌చైర్మన్ నరసింహాగౌడ్, మున్సిపల్ కమిషనర్ జ్యోతిరెడ్డి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి

హత్నూర (సంగారెడ్డి): రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీదే అధికారమని ఉత్తరప్రదేశ్ ఎమ్మెల్యే రాజేశ్వర్‌సింగ్ అన్నారు. శనివారం హత్నూర మండలం మల్కాపూర్ గ్రామ శివారులోని ఓ ఫంక్షన్‌హాల్‌లో బీజేపీ మండల అధ్యక్షుడు నాగప్రభుగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశానికి ఉత్తరప్రదేశ్ రాష్ట్ర లక్నో ఎమ్మెల్యే రాజేశ్వర్‌సింగ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రజల సంక్షేమాన్ని మరిచి అవినీతికి పాల్పడుతున్న సీఎం కేసీఆర్‌ను గద్దె దించేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్రంలో బీజేపీ బలోపేతానికి కార్యకర్తలంతా సైనికులా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు మురళీధర్యాదవ్, రఘు వీరారెడ్డి, అబ్దుల్ వహిద్, అసెంబ్లీ కన్వీనర్ వాల్దాస్ మల్లేష్‌గౌడ్, బీజేపీ జిల్లా నాయకులు సురేష్, బిట్ల మహేష్, రమేష్‌గౌడ్, శంకర్, కమలాకర్, బీజేవైయం అసెంబ్లీ కన్వీనర్ నిఖిల్‌గౌడ్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు హన్మంత్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఉత్తర్‌ప్రదేశ్ ఎమ్మెల్యే రాజేశ్వర్‌సింగ్

‘చింతా’కు అభినందనల వెల్లువ



చింతా ప్రభాకర్‌ను సన్మానిస్తున్న నాయకులు, అభిమానులు

సదాశివపేట(సంగారెడ్డి): ప్రజాసేవకే తన జీవితం అంకితమని సంగారెడ్డి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చింతా ప్రభాకర్ అన్నారు. ఈ మేరకు సదాశివపేట పట్టణంలోని ఆయన నివాసంలో శనివారం నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు చింతా ప్రభాకర్‌ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంగారెడ్డి నియోజకవర్గం నుంచి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను ప్రకటించిన సీఎం కేసీఆర్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సదాశివపేట మున్సిపల్ కౌన్సిలర్ శివలక్ష్మిసత్యంగౌడ్, ప్రశాంత్, చిన్నయ్యపటేల్, మహమ్మద్, సమీర్, కృష్ణ, గౌరిశంకర్‌స్వామి, జగదీశ్వర్‌స్వామి, కృష్ణ, మహేందర్‌గౌడ్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

గీతంలో ఘనంగా ఫ్రెషర్స్ పార్టీ



ర్యాంప్ వాక్ చేస్తున్న విద్యార్థులు



ఫ్రెషర్స్‌డేలో నృత్యం చేస్తున్న విద్యార్థినులు

పటాన్‌చెరు టౌన్: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ ప్రాంగణంలో 2023–24 విద్యా సంవత్సరానికి ప్రవేశం పొందిన ప్రతి విద్యార్థికి 26 ఆగస్టు 2023 ఒక మరువురాని రోజుగా నిలిచిపోతుంది అనడంలో అతిశయోక్తి లేదు. గీతం ప్రతి ఏడాదీ ఫ్రెషర్స్ పార్టీని నిర్వహిస్తోంది. ఈ ఏడాది ఈ పార్టీని రెండు రోజుల పాటు నిర్వహించనున్నారు. స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్స్ విద్యార్థులు శనివారం ఈ పార్టీని ఘనంగా నిర్వహించారు. స్కిట్లు, సంప్రదాయ, ఫ్యూజన్, ఆధునిక నృత్యాలు, ఉత్కంఠభరితమైన గానం, అద్భుతమైన అలంకరణ వంటి ఉత్తేకరమైన అంశాలతో ఫ్రెషర్స్ పార్టీలో రోజంతా విద్యార్థులు ఉత్సాహంగా సంగీత హోరులో గడిపారు. మొదటిరోజు ర్యాంప్ వాక్ సెషన్ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. హ్యూమానిటీస్ పార్టీలో అద్భుతమైన దృశ్యంగా మిస్టర్ అండ్ మిస్ ఫ్రెషర్స్ ఎంపిక సాగింది. షాజియా మిస్ ఫ్రెషర్గా, అభిషేక్ మిస్టర్ ఫ్రెషర్–2023గా టైటిళ్లను కైవసం చేసుకున్నారు.

సంక్షిప్త వార్తలు

◆ ఆర్థికసాయం

జహీరాబాద్ టౌన్: మొగుడంపల్లి మండల కేంద్రంలో నిర్మిస్తున్న చర్చి నిర్మాణానికి బీఆర్‌ఎస్ నాయకులు విజయమోహన్‌రెడ్డి రూ.10లక్షల ఆర్థికసహాయం అందచేయనున్నట్టు ప్రకటించారు. దీంతో చర్చి నిర్మాణ నిర్వహణ కమిటీ సభ్యులు విజయమోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

◆ అత్నూర్‌లో హైమాస్టు లైట్లు ప్రారంభం

న్యాల్‌కల్(జహీరాబాద్): మండల పరిధిలోని అత్నూర్ గ్రామంలో శనివారం హైమాస్టు లైట్లను వైస్ ఎంపీపీ గౌసోద్దీన్ ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

◆ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి

పటాన్‌చెరు టౌన్: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తున్నామని మెడ్వాన్ డైరెక్టర్ మధుసూదన్‌రెడ్డి అన్నారు. పటాన్‌చెరు మండలంలోని గణపతిగూడెం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో పార్కర్ హాని పిన్‌ఇండియా సహకారంతో అడ్వాన్స్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు విద్యార్థులకు విద్యాసామగ్రిని అందజేశారు. పోచారం సర్పంచ్ జగన్, గ్రామ కార్యదర్శి సంగీత పార్కర్ కోఆర్డినేటర్ అఫీజ్ పాల్గొన్నారు.

◆ సబ్‌సెంటర్ నిర్మాణానికి శంకుస్థాపన

హత్నూర(సంగారెడ్డి): హత్నూర మండల కేంద్రంలో శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్ నిర్మాణం పనులను ఎంపీపీ నర్సింహులు ప్రారంభించారు. సర్పంచులు వీరస్వామిగౌడ్, వెంకటేశం, ఎంపీఈఓ సువర్ణ, బీఆర్‌ఎస్ మండల శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

◆ బాలమేళాపై అవగాహన



జిన్నారం(పటాన్‌చెరు): గుమ్మడిదల మండలంలోని కానుకుంట గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం బాలమేళా కార్యక్రమాన్ని నిర్వహించారు.

ప్రభుత్వ భూమి కబ్జాకు యత్నం

సంగారెడ్డి మున్సిపాలిటీ: సంగారెడ్డి పట్టణంలోని రామచంద్రారెడ్డి కాలనీలో 403 సర్వే నెంబర్‌లోని ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నారంటూ ఆ కాలనీవాసులు శనివారం అక్కడికి వచ్చిన వారిని అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో ఇరువురి మధ్య ఘర్షణ నెలకొంది. ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు చూస్తున్నారని అక్కడి ప్రజలు పేర్కొంటున్నారు. ఈ విషయమై గతంలోని పోలీస్‌స్టేషన్ వెళ్లినట్లు, సర్వే చేసేంతవరకు అక్కడికి ఎవరూ వెళ్లొద్దని అధికారులు చెప్పారని కాలనీవాసులు పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని ఇరువర్గాలకు నచ్చజెప్పడంతో గొడవ సద్దు మనిగింది.

దౌల్తాబాద్ పాఠశాలలో నో బ్యాగ్స్ డే

హత్నూర(సంగారెడ్డి): మండల పరిధిలోని దౌల్తాబాద్ జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం నో బ్యాగ్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు పలు రకాల ప్రదర్శనలు చేసి వాటి ప్రాముఖ్యతపై వివరించారు. స్కూల్ మోడల్స్, చంద్రయాన్ 3, ఏటీఎం, ఊపిరితిత్తులు, ఫారెస్ట్, తెలుగు స్నేహబంధం, తదితర ప్రదర్శనలు చేసి వాటి ప్రాముఖ్యతపై తోటి విద్యార్థులకు వివరించారు. ప్రదర్శనను హత్నూర ఏఎస్ఐ రాములు తన సిబ్బందితో తిలకించారు.

మెడికల్ కాలేజీలో ప్రవేశాలు పూర్తి

సంగారెడ్డి మున్సిపాలిటీ: సంగారెడ్డిలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ ఫస్టియర్ ప్రవేశాలు పూర్తి అయ్యాయి. కన్వీనర్ కోటా కింద సంగారెడ్డి కళాశాలకు ఇప్పటివరకు 94 మంది అలాట్ కాగా 86 మంది రిపోర్టు చేశారు. ఆలిండియా కోటా కింద 19మంది అలాట్ కాగా 11 మంది విద్యార్థులు రిపోర్టు చేశారు. ఈ కళా శాలలో ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం 150 సీట్లతో గతేదాది ప్రారంభమైన విషయం విధితమే. ఈ మేరకు ధ్రువీకరణ పత్రాల పరిశీలన చేసి ప్రవేశాలు కల్పించినట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వాణి తెలిపారు.